విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 05, ఆగష్టు-2024 4 పేజీలు

జెన్కో అధికారులు జాగ్రత్తలు పాటించకనే బూడిద చెరువుకు గండి : కాకాణి

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ అధికారులు ముందస్తు జాగ్రత్త తీసుకోనని బూడిద చెరువుకు గండి పడిందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. దామోదరం సంజీవయ్య సూపర్ క్రిటికల్ థర్మాలు విద్యుత్ ప్రాజెక్ట్ శనివారం సాయంత్రం గండిపడింది. ఆదివారం సాయంత్రం గండిపడిన ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. బూడిద మేట వేసిన పంట భూములను సైతం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూడిద చెరువు గండిపడి బూడిద మేట వేసిన రైతులను ఎలా ఆదుకోవాలి అన్న అంశాన్ని పక్కనపెట్టి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శలు చేయడం సరి కాదన్నారు. బాధితులకు నష్టం ఎంత వారికి నష్టాన్ని ఎలా పూడ్చాలి, భవిష్యత్తులో ఈ ప్రాంత రైతులకు నష్టం వాటిల్లకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే సూచనలు చేయాల్సిన సోమిరెడ్డి విమర్శించడం తగదు అన్నారు. 2019 ఎన్నికల ముందు బూడిద చెరువు పటిష్టతకు కాంట్రాక్టు పిలవడం జరిగిందన్నారు. అయితే 2019లో తమ పార్టీ అధికారంలోకి రావడంతో తమ ప్రభుత్వం ఏర్పాటు అయింది అన్నారు. అయితే కాంట్రాక్టర్ తన పని తాను చేసుకుని వెళ్లిపోయాడని, తాను ఏనాడు ఆ పనులను పరిశీలించిన దాఖలాలు కూడా లేవని, అలాంటి ఆలోచన కూడా లేదని, సోమిరెడ్డికి మాత్రం కాంట్రాక్టర్లను బెదిరించడం

2

ఆత్మకూరు అభివృద్ధి పనులకు రూ.12.80కోట్లు మంజూరు

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆత్మకూరు పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలో మంత్రి పర్యటించారు. తొలుత మున్సిపల్ తాగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్ అండ్ బి అతిథి గృహంలో చేపడుతున్న అభివృద్ధిపనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో ఆత్మకూరుఅభివృద్ధికి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఆత్మకూరుకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. సుమారు 10 ఏళ్ల అనంతరం తన హయాంలో ఆత్మకూరును మున్సిపాలిటీగామార్చి,మంజూరుచేసిన మున్సిపల్ కార్యాలయంలో మంత్రి హోదాలో సమీక్ష నిర్వహించడంచాలా ఆనందం గొప్ప మధురాను భూతిగా ఉందన్నారు.తన హయాంలో ఆత్మకూరు పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు సుమారు రూ.100 కోట్లతో తాగునీటి ప్రాజెక్టును నిర్మించి ప్రతి రోజు మంచినీటిని సరఫరా చేసామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రస్తుతం రెండు రోజులకు కూడా నీళ్లు ఇవ్వలేకపోతున్నట్లు మంత్రి చెప్పారు. తాగునీటి ఎద్దడి లేకుండా ప్రతిరోజు నీటిని సరఫరా చేసేలా రూ.9.04 కోట్ల అమృత్ నిధులతో తాగునీటి పథకంఅభివృద్ధిపనులుత్వరలోనే మొదలు పెడుతున్నట్లు మంత్రి చెప్పారు.దీనికి సంబంధించి ఇంజనీరింగ్ అధికారులకు కూడా ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ చొరవతో ఆత్మకూరు పట్టణంలో డ్రెయిన్లలో పూడికతీత పనులకు రూ.22.81 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే మురుగు నీటిని శుభ్రం చేసేందుకు ఐదు సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి రూ. 3.18 కోట్లు మంజూరైనట్లు మంత్రి చెప్పారు. మొత్తం రూ.12.80 కోట్లతో ఆత్మకూరులో అభివృద్ధి పనులను త్వరలోనే మొదలు పెట్టేందుకు ప్రణాళిక రూపొందించినట్లు మంత్రి వివరించారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తామన్నారు. ఆత్మకూరులో నెల్లూరు పాలెం, ఆంజనేయ స్వామి గుడి నుంచి ఆత్మకూరు పట్టణంలోకి వచ్చే రెండు ప్రధాన రహదారుల అభివృద్ధికి చర్యలుచేపట్టమన్నారు. ఆంజనేయస్వామిగుడి నుంచి పట్టణంలోకి వచ్చే రహదారి వద్ద మహిళలు వాకింగ్ చేసుకునేందుకు వీలుగా వాకింగ్ ట్రాక్, డివైడర్లు, సెంటర్ లైటింగ్‌తో అభివృద్ధి చేస్తామన్నారు. ఆత్మకూరు ప్రజలందరూ ఆనందపడేలా ఆత్మకూరులో నాలుగు లైన్ల రహదారి విస్తరణకు చర్యలు చేపట్టనున్నట్లుచెప్పారు.ఇందుకు సంబంధించి

2

యల్లయపాలెం గిరిజన కాలనీని అభివృద్ధి చేయండి

ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అభివృద్ధికినోచుకొని ఎల్లాయపాలెం తెల్లమెట్ట గిరిజన కాలనీ అభివృద్ధి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ఎల్లాయపాలెంలోని తెల్ల మిట్టి సమస్యల పరిష్కారానికి వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో దామాఅంకయ్య ముఖ్య అతిధిగా మాట్లాడుతూ తెల్లమెట్టగిరిజన కాలనీలో సమస్యలు అనేకం పేరుకు పోయాయి.ప్రధానంగా గిరిజన కాలనీలోరోడ్లమీద నడవలేని పరిస్థితి ఎక్కడ చూసినా గుంటల మయం వర్షాలు పడితే రోడ్లు జలమయం ప్రజలు నడిచేటప్పుడు ఇబ్బందులు మాగాని పొలంలో నడిచేటట్టుగా ఉంటుందన్నారు. వర్షాకాలంలో చిన్నపిల్లలకు ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్‌కు వెళ్లాలంటే రోడ్ల మార్గంలో నరకం చవిచూడాల్సి వస్తుందన్నారు. కావున రోడ్లు సత్వరమే పూర్తి చేయాలన్నారు. ఈ కాలనీలో సుమారు 50 మంది గిరిజనులు పూరిగుడిసెలో నివసిస్తున్నారు. వర్షాకాలంలో ఇళ్లలో ఉండలేని పరిస్థితి వీళ్ళకి పక్కాఇల్లు నిర్మించి ఇవ్వాలిఈప్రాంతంలోదాదాపు 50మందికి పైగా గిరిజనుల

2

ఇస్కాన్ సంస్థ సేవలు అద్భుతం - ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఇస్కాన్‌టెంపుల్‌లోనిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, డ్రాయింగ్, శ్లోక పఠనం వంటి పోటీలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిఅన్నారు. ఇంతమంది చిన్నారుల మధ్య ఈ కార్యక్రమంలో పాల్గొనడం అమితానందాన్ని ఇచ్చిందని చెప్పారు. ఆదివారం నెల్లూరు నగరంలోని ఇస్కాన్ సిటీలో ఇస్కాన్ టెంపుల్ కుఇస్కాన్ సిటీ అధ్యక్షులు డాక్టర్ సుఖదేవ్‌స్వామి, రాజశేఖర్ దాస్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగాటెంపుల్‌లో స్వామివారినిదర్శించుకున్నారు. అనంతరం ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, డ్రాయింగ్, శ్లోక పఠనంపోటీలను ఎంపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఇస్కాన్ టెంపుల్ సిద్ధమవుతోందని, నిర్వాహకులు కూడా ఏర్పాట్లు వేగంగా చేస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా ఆదివారం ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, డ్రాయింగ్, పాటల పోటీలను ప్రారంభించినట్లు వివరించారు.ఈ పోటీల్లో భారీ సంఖ్యలో పిల్లలు పాల్గొనడం చూస్తుంటే చాలా

2

నాసిరకం పనులతో బూడిద చెరువుకు గండి

చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ బూడిద చెరువు పనులను గత ప్రభుత్వ హయాంలో నాసిరకంగా పనులు చేపట్టడం వల్లే నేడు బూడిద చెరువుకు గండి పడిందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. జన్కో బూడిద చెరువుకు శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో ముసునూరు వారి పాలెం వైపున చుట్టుపక్కల పంట భూముల్లోకి బూడిదతో వేసిన మేటలు ఏర్పడడమే కాకుండా పంట కాలువలు సైతం బూడిద చేరింది. ఆదివారం బూడిద చెరువుకు పడిన గండి ప్రదేశాన్ని శాసనసభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకరోనా సీజన్ లో అధికారుల పర్యవేక్షణ లేకుండానే యాష్ పాండ్ కట్ట నిర్మాణం జరిగిందని, అప్పటి పాలకులు కలెక్షన్‌పై దృష్టి పెట్టారే కానీ నాణ్యతను పట్టించుకోనందున ఈ చెరువుకు గండి పడిందన్నారు. బూడిద పంట పొలాలకు చేరి మీటర్లు వేసిన రైతులను తాము అన్ని విధాల ఆదుకుంటామని ఆయన తెలిపారు.శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా చర్యలు చేపడుతామని తెలిపారు.గండి పడటానికి కారణాలు, పూడ్చేందుకు చేపట్టిన చర్యలు, భవిష్యత్తులో మళ్లీ సమస్యలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన కార్యాచరణపై జెన్ కో ఇంజనీరింగ్ అధికారులతో చర్చించిసమస్యల శాశ్వత పరిష్కారానికి పలు సూచనలు చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్ చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు తదితరులు అందరి అభిప్రాయాలను పరిగణనలోకితీసుకోవడంతో పాటు అధికారులతో సమీక్ష నిర్వహించి శాశ్వత చర్యలు తీసుకుంటామని సోమిరెడ్డి హామీ ఇచ్చారు. ఏపీ జెన్ కో యాష్ పాండ్ కట్ట నిన్న సాయంత్రం తెగిపోయింది.సుమారు 300 ఎకరాల్లో బూడిదతో కూడిన నీరు చేరింది. దాదాపు 10 ఎకరాల్లో బూడిద మేట వేసింది.గత ప్రభుత్వ హాయంలో కట్ట నిర్మాణం నాణ్యతతో జరగలేదని స్థానికులు చెబుతున్నారన్నారు. 2020-22 మధ్య కాలంలో కరోనా సమయంలో ఈ కట్ట నిర్మాణం జరిగింది. ఆ సమయంలో అధికారుల పర్యవేక్షణ కూడా కరువైంది.నిర్ణీత ప్రమాణాల ప్రకారం గ్రావెల్, బంకమట్టి వాడకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని ,అప్పట్లో అధికారంలో ఉన్న వారు ఎంత కలెక్షన్ వస్తుందని చూశారే కానీ పనుల పర్యవేక్షణను గాలి కుదిలేసారన్నా రు.యాష్ పాండ్ నిర్మాణ పనులు నాణ్యతతో జరగలేదని గతంలో నేనూ అనేక సార్లు చెప్పడం జరిగిందన్నారు.బూడిద ప్రభావంతో ఈ ప్రాంతంలోని సుమారు 300 ఎకరాల్లో చాలా ఏళ్లుగా పంట దిగుబడి సగానికి సగం తగ్గిపోయిందన్న రు.సుమారు 250 ఎకరాల్లో అసలు పంటలు పెట్టలేని పరిస్థితి ఏర్పడి పైనాపురం, ముసునూరురిపాళెం, వరకవిపూడి, ఆముదాలపాడు రైతులు ఇబ్బందులు పడుతున్నారు .ప్రస్తుతం పడిన గండిని యుద్ధప్రాతి పదికన పూడ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తులోనూ ఈ యాష్ పాండ్ ద్వారా

2

గిరిజన కాలనీని అభివృద్ధి చేయండి

(మొదటి పేజీ తరువాయి)
పిల్లలు ఉన్నారు. వీళ్ళకి ఒక అంగన్వాడి స్కూల్ని ఏర్పాటు చేసి విద్యా వాసం అందించాల్సిందిగా డిమాండ్ చేశారు. గిరిజన కాలనీ పక్కనే స్మశాన వాటిక ఉంది స్మశాన వాటికకు ప్రహరీగోడను నిర్మించాలన్నారు. అదేవిధంగా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లాకార్యదర్శి నందిపోగు రమణయ్య, వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా ఉపాధ్యక్షులు దండూరి కామేశ్వరరావు, కోవూరు టౌన్ కార్యదర్శి ఎస్దాని, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, చెంచయ్య, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాన్ సంస్థ సేవలు అద్భుతం - ఎంపీ వేమిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)
ముచ్చటేస్తోందని పేర్కొన్నారు. పోటీలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరినీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇస్కాన్ ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి సేవా కార్యక్రమాలు చేస్తుందో అందరికీ తెలుసని, శ్రీకృష్ణుడి బోధనలను ఇస్కాన్ ప్రపంచ వ్యాప్తం చేసిందన్నారు. అలాగే శ్రీకృష్ణ జన్మాష్టమి, జగన్నాథ రథయాత్ర, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. హిందూసంప్రదాయాలను రాబోయేతరాలకు అందిస్తున్నారని వివరించారు. ఇస్కాన్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్లాల్సిన ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ, రాధ, సత్యభామ, గోపికలు, ఇతర వేషధారణలో ఉన్న చిన్నారులను ఎత్తుకుని వారితో సరదాగా గడిపారు.

నాసిరకం పనులతో బూడిద చెరువుకు గండి

(మొదటి పేజీ తరువాయి)
వచ్చే బూడిదతో కూడిన నీటితో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. యాష్ పాండ్ నుంచి బకింగ్ హాం కెనాల్ వరకు కాంక్రీట్ కెనాల్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు పూజించడం జరిగింది. కట్ట తెగిన కారణంగా పొలాల్లో వేసిన బూడిద మేటను తొలగించాలని జెన్ కో అధికారులకు తెలిపామన్నారు. బూడిద మేట తొలగించినా రెండేళ్ల వరకు ఆ భూముల్లో పంట పండే అవకాశం లేదన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కలెక్టర్ తో పాటు జెన్ కో, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించి చర్యలు తీసుకుంటామన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులు, పోర్టు నుంచి వెలువడుతున్న కారణంగా నేలటూరు, పైనాపురం పంచాయతీ పరిధిలోని ప్రజలు స్థానికంగా బతకలేని పరిస్థితి వచ్చిందనినిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు 2018లో ధనలక్ష్మీపురం, మాదరాజుగూడూరు వద్ద సుమారు రూ.300 కోట్లతో ఇళ్ల నిర్మాణంచేపట్టామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆ ఇళ్ల నిర్మాణాలను గాలికి వదిలేయడం జరిగిందన్నారు. ప్రజలు దుమ్ము, దూళితో కష్టాలు పడుతుంటే పట్టించుకోకుండా ఏసీ గదుల్లో గడపడానికి, మానవత్వం లేని పనులన్నీ గత ఐదేళ్లలో జరిగాయి అన్నారు. అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు, టిపి గూడూరు మండలాల అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, సన్నారెడ్డి సురేష్ రెడ్డి, బొమ్మ సురేంద్ర, ఈదురు రామ్మోహన్ రెడ్డి, కాంతారావు, సన్నారెడ్డి విజల్ రెడ్డి, ముసునూరు రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, షఫీ ఉల్లా, బులిగర్ల శీను, బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీపారెడ్డి వంశీధర్ రెడ్డి, జనసేన సర్వేపల్లి నియోజకవర్గ కన్వీనర్ బొబ్బేపల్లి సురేష్ నాయుడుతదితరులు పాల్గొన్నారు.

జెన్కో అధికారులు జాగ్రత్తలు పాటించకనే బూడిద చెరువుకు గండి : కాకాణి

(మొదటి పేజీ తరువాయి)

వారి వద్ద నుండి ముడుపులు తీసుకోవడం ఆనవాయితీ గనుక ఆయన పనులను పరిశీలిస్తుంటాడన్నారు. దేవరదిబ్బ గిరిజన కాలనీ పక్కనే 33 కోట్ల రూపాయలకు మంజూరైన రెండవ బూడిద చెరువు కాంట్రాక్టు ను 56 కోట్లకు పెంచి ఆ కాంట్రాక్టర్ కూడా సోమిరెడ్డి తన అనుచరుల ద్వారానే చేయించి సొమ్ము చేసుకు న్నాడన్నారు. దేవరదిబ్బ గిరిజనుల దుస్థితి గురించి మాట్లాడే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వారి కాలనీకి అనుకుని బూడిద చెరువును ఏర్పాటు చేసింది నీవే కదా అని తెలిపారు. దేవర దిబ్బ గిరిజనుల దుస్థితిని చూసిన తాము వారికి న్యాయం చేయాలని ఉద్దేశంతోనే వారిని సురక్షిత ప్రాంతాన్ని తరలించాలని తాము చేసిన విన్నపం మేరకు జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఉన్నత అధికారులు ఆ బూడి చెరువును తొలగించాలని అందులో గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయాలని సూచించడం జరిగిందన్నారు. ఆర్ అండ్ ఆర్ పాలసీలో ప్రభుత్వ పాత్ర ఎంత మేరకు ఉంటుందన్న విషయం సోమిరెడ్డికి తెలిసినట్లు లేదని తెలిపారు. నేలటూరు పునరావాస కేంద్రాలకు సంబంధించి సేమ్ కార్పు, ఏపీ జెన్కో, రిలయన్స్ ప్రాజెక్టులు కలిసి వారి వారి వాటాలను ఇస్తే తప్ప ఆరండార్ ప్యాకేజీ అమలు చేయడం వీలు కాదన్నారు. అయితే రిలయన్స్ ముందుగానే వెళ్లిపోవడం, ఎన్సిసి, సెంబ్ కార్ప్ ప్రాజెక్టు రెండు ఒకటి కావడంతో ఆర్ అండ్ ఆర్ సమస్య అలాగే ఉండిపోయింది అన్నారు. 310 కోట్లు ఇచ్చి వెళ్లిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వాటిని సద్వినియోగం చేసి ఒక గ్రామానికి పునరావాసు నిర్మించడం జరిగిందన్నారు. అయితే తప్పుడు జీవో ఒకటి చూపించి 118 కోట్లు మంజూర అయిందని అబద్ధాలు చెప్పడం సోమిరెడ్డికి పరిపాటిగా మారింది అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు నెల్లూరు శివప్రసాద్, స్వీపర్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఈపూరు కోటారెడ్డి, మునుకూరు జనార్ధన్ రెడ్డి, సుధీర్ రెడ్డి, పుట్టయ్య గౌడ్, జానకిరామిరెడ్డి, శివ, రఘు, నరసింహ గండవరపు సూరి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు అభివృద్ధి పనులకు రూ.12.80కోట్లు మంజూరు

(మొదటి పేజీ తరువాయి)
ఆర్ అండ్ బి, రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలోని సంగంకు సంబంధించిన ఐటీఐను త్వరలోనే సంగంలోనే ఏర్పాటు చేసేందుకు కొందరు దాతలు భవనాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని, ఆ మేరకు సంగంలోనే ఐటిఐ కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. నిధుల మంజూరుకు సంబంధించి రాష్ట్రస్థాయిలో ఏ చిన్న అవకాశం ఉన్నా ఆ అవకాశాన్ని ఆత్మకూరు అభివృద్ధి కోసమే వినియోగించడం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి వివరించారు. ఆత్మకూరు తాలూకా ఆఫీసు, ఆర్డీవో కార్యాలయం నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో చేపట్టి ప్రారంభిస్తామని చెప్పారు. ఆత్మకూరు పట్టణ అభివృద్ధే లక్ష్యంగా మున్సిపాలిటీ అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు చేపట్టాలని సూచించారు. వెజిటేబుల్ మార్కెట్, ఫిష్ మార్కెట్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

ఆత్మకూరుకు బీసీ బాలికల గురుకుల పాఠశాల మంజూరు

ఆత్మకూరుకు బీసీ బాలికల గురుకులపాఠశాల మంజూరైనట్లు మంత్రి వెల్లడించారు. ఇందుకు సంబంధించి రాష్ట్రస్థాయి అధికారులతో కూడా మాట్లాడినట్లు మంత్రి చెప్పారు. ఈ ఏడాది నుంచే ఆత్మకూరులోని ఏపీ గురుకుల పాఠశాల రెండవ ఫ్లోర్లో తాత్కాలికంగాబీసీ గురుకుల పాఠశాలను నిర్వహించనున్నట్లు మంత్రి చెప్పారు. ఇప్పటికే ప్రిన్సిపాల్ ను కూడా నియమించినట్లు చెప్పారు. అడ్మిషన్లు ప్రారంభం కాగానే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ను నియమించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. ప్రస్తుతం ఐదవ తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు తరగతికి 40 మంది చొప్పున 160 మంది విద్యార్థులతో తరగతులు ప్రారంభిస్తామని, క్రమంగా ఇంటర్మీడియట్ వరకు విద్యా బోధన జరుగు

తుందన్నారు. బీసీగురుకుల పాఠశాల ఏర్పాటుకు సంబంధించి ఆత్మకూరులోని ఏపీ గురుకుల పాఠశాలలోని భవనాలను మంత్రి పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు తమ కంప్యూటర్లు అందించాలని, సీబీఎస్ఈ సిలబస్ బోధించేందుకు ఉపాధ్యాయులను నియమించాలని, కాంపౌండ్ వాల్ నిర్మించాలని మంత్రిని కోరారు. ఈ విషయాలపై మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే చర్యలు చేపడతామని చెప్పారు. ఆత్మకూరు నడిబొడ్డులో ఉన్న కొలగాని రామయ్య చౌల్ట్రీని కొందరు కబ్జా చేసి దుకాణాలు, మిద్దెలు, ఇల్లు నిర్మించి ఉన్నారని, వీటి తొలగింపునకు చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఈ చౌల్ట్రీకి సంబంధించి రికార్డులను పరిశీలించామని మంత్రి చెప్పారు. ఈ భూమిని ఆక్రమించిన నిజమైన పేదలను గుర్తించి వారికి వేరే ప్రదేశంలో స్థలాలు, ఇల్లు నిర్మించి ఇస్తామని, దుకాణదారులను గుర్తించి వారికి షాపింగ్ రూములు కట్టించి గదులు కేటాయిస్తామని చెప్పారు. అలాగే కొందరు పెద్ద కుటుంబాల వారు ఈ స్థలాలను ఆక్రమించి నిర్మించిన మిద్దెలను తొలగిస్తామని మంత్రి చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ఆత్మకూరు ఆర్డీవో మధులత, మున్సిపల్ చైర్మన్ వెంకట రమణమ్మ, కమిషనర్ ఫజిలుల్లా, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ గోపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇన్చార్జి మురళీకృష్ణ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, పలువురు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

తమ ఇంటిని పగలగొట్టారని ఆవేదన

విశాలాంధ్ర- కొండాపురం : తమ తూర్పు జంగాలపల్లిలో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న తమ ఇంటిని భావైన నిమ్మల శంకర్, ఆయన కుమారుడు వివేక్ కలసి పగలగొట్టారని గ్రామానికి చెందిన నిమ్మల మంజుల ఆదివారం విలేకరులు ఎదుట వాపోయింది. బాధ్యతరాలు, భర్త నిమ్మల మహేశ్వరరావు తెలిపినవరాల మేరకు తమ తండ్రి ఇద్దరు కుమారులకు నాలుగున్నర ఎకరా భూమి, ఇంటిని ఇచ్చారన్నారు. అయితే అప్పుడు శంకర్ తణుకు ఇల్లు వద్దని భూమి కావాలని అనడంతో, గ్రామస్తులు శంకరకు మూడు ఎకరాల భూమిని ఇచ్చి, తమకు ఒకటిన్నర ఎకరా భూమి, ఇంటి ఇచ్చి తీర్మానం చేశారన్నారు. ఈ క్రమంలో మరల శంకర్ తనకు ఇల్లు కావాలంటూ గొడవ దిగడంతో, కొండాపురం పోలీసులు ఆశ్రయించామన్నారు, కొండాపురం ఎస్సై విచారణ నిర్వహించి, గతంలో గ్రామస్తులు చెప్పిన విధంగా చేసుకోవాలని తెలిపారు అన్నారు. వినకుండా శంకర్, ఆయన కుమారుడు వివేకులు రాత్రి వచ్చి తమ ఇంటిని పగలగొట్టారని వ్యక్తం చేశారు, దీనిపై కొండాపురం పోలీసులకు ఫిర్యాదు కూడా చేశామన్నారు.

గిరిజనుడిపై దాడి చేసిన సర్పంచ్‌పై కేసు నమోదు

విశాలాంధ్ర -విడవలూరు : గిరిజనుడిపై దాడిచేసిన సర్పంచ్ పై కేసు నమోదు చేశారు. మండల పరిధిలోని చౌక చర్ల గిరిజన కాలనీకి చెందిన సుధాకర్ అదే గ్రామానికి చెందిన డీలర్ బాలకోటయ్యకు చెందిన 80 సెంట్లు పొలం ఆరు ఏళ్లుగా కౌలుకు తీసుకున్నారు పంట పండినప్పుడే కవులు చెల్లించేలా ఒప్పందం కుదిర్చుకున్నారు ఈ క్రమంలో సుధాకర్ బాలకోటకు ఇచ్చారు 25వేల రూపాయలు వడ్డీకి ఇచ్చారు రెండేళ్ల క్రితం బాలకోటయ్య మృతిచెందగా బంధువైన సోకు చాల సర్పంచి అరగల వినోద్ పర్యవేక్షిస్తున్నారు రెండేళ్లుగా పంట వేయకపోయినా కవులు చెల్లించాలని సుధాకర్ ని కోరారు ఈ క్రమంలో బాలమధ్య వివాదం నెలకొంది చేసుకుని వడ్డీ ఇచ్చిన నాకంటూ జమ్మూ చేసుకుని మిగిలిన నగదు ఇవ్వాలని సుధాకర్ కోరారు వినోద్ తో పాటు సంజూడు రామయ్య పిచ్చయ్య మరి కొంతమంది నాపై దారి చేశారని సుధాకర్ పోలీసులు తెలియజేశారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి ప్రసాద్ తెలిపారు.

ఇరిగేషన్ పనులపై విచారణ చేయండి:కిరణ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు: అక్కంపేట గ్రామ అభివృద్ధే నా లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. మనుబోలు మండల పరిధిలోని అక్కంపేట గ్రామంలో ఆదివారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గ్రామానికి వచ్చి గ్రామంలో ఇటీవల చేసిన ఎడ్యుకేషన్ పరిశీలించి ఈ పనులను దేవాన్ష్ ఇన్ఫ్రా కంపెనీ పేరుతో కిరణ్ కుమార్ రెడ్డి అయిదు కోట్లకు పైగా పనులు చేశాడని నిరాదరమైన ఆరోపణలు చేశారని ఇలాంటి ఆరోపణలు ఆయన స్థాయికి తగదంటూ హితవు పలికారు. దేవాన్ష్ ఇన్ఫ్రా కంపెనీ పేరుతో మొత్తం 2.39కోట్లు రూపాయలు పనులు జరుగాయని, వీటిలో తాను కేవలం 53 లక్షల 72,000 పనులు, ఒఅండ్ ఎం పనులు కింద 79 లక్షల రూపాయలు మాత్రమే చేయడం జరిగిందని మిగిలిన పనులు మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న నాయకులు సబ్ కాంట్రాక్టు పై చేశారని ఇందుకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు ఇరిగేషన్ శాఖలో ఉన్నాయని తెలిపారు. 2020-21 సంవత్సరంలో చేసిన పనులకు సంబంధించి ప్రభుత్వం చెల్లించకపోవడంతో తాను 13కేసులు వేసి కోర్టు చుట్టూ తిరుగుతున్నానని తెలిపారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆరోపణలు చేసే సమయంలో డాక్యుమెంట్లను పరిశీలించి ఆరోపణలు చేస్తే బాగుంటుందని తెలిపారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని సీనియర్ నాయకుడు, తెలుగుదేశం పోలీస్ బ్యూరో సభ్యుడు కావడంతో ఆయన ఆదర్శంగా తీసుకుందాం అనుకున్నానే ఇలాంటి నిరాధారణమైన ఆరోపణలు చేయడంతో అతనికి సరికాదన్నారు. స్థానిక ఎల్ సోమిరెడ్డి మాజీ మంత్రి కాకాణి మధ్య వాటాలు పై కొట్లాడుకుంటూ తనపై నిరాదరమైన ఆరోపణలు చేయడం సోమిరెడ్డి స్థాయికి తగదంటూ విమర్శించారు. తను గ్రామంలో అందరికీ మినరల్ వాటర్ అందించేందుకు తన సొంత నిధులను సుమారు ఏడు సంవత్సరాల నుంచి వెచ్చించి అక్కంపేట పరిసర గ్రామాలకు మంచినీరు అందిస్తుంటే వాటిని నిలుపుదల చేయడం సమంజసమా? అంటూ ప్రశ్నించారు. దాతలు 50శాతం పైన ఖర్చు .చేస్తే వారి పేరు పెట్టుకోవచ్చునని నియమ నిబంధనలు చెపుతున్న వారు పట్టించుకోకుండా నీరు ఇవ్వకుండా అడ్డుతగులుతున్నారని దారుణమన్నారు. అధికారులు కోర్టులో నివేదిక వేయకుండా ఉండడం సమంజసం కాదన్నారు. ఆయన వెంట ఉప సర్పంచ్ శ్రీహరి రెడ్డి, గ్రామస్తులు అంబటి శ్రీనివాసులు రెడ్డి, పూండ్ల శ్రీనివాసులు రెడ్డి దండు అమర్నాథ్ రెడ్డి సతీష్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు

పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించండి

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : తెలుగు దేశం పార్టీ 2019 సంవత్సరంలో ప్రభుత్వాన్ని కోల్పోయిన తర్వాత పార్టీకి అండగా నిలిచి 2024లో అధికారంలోకి తీసుకురావడం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి పార్టీ , ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో అవకాశం లభించేలా చూడాలని కోరుతూ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆదివారం నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని మాగుంట లేఔట్ లో గల క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. స్పందించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలనే ఆలోచనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నట్లు తెలిసిందని దానికి సంబంధించి నెల్లూరు పార్లమెంటు పరిధిలో నావంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి - కమిషనర్ సూర్య తేజ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ సూర్యతేజ ఆకాంక్షించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ మీటింగ్ హాల్ లో ఉదయం 10.00 గంటలకు జరిగే కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో కమిషనర్ ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చుని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.

ఘనంగా బిటిప ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లా పరిషత్సమావేశ మందిరం నందు బిటిఏ 24 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం జిల్లా అధ్యక్షులు మణిసుబ్బు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నెల్లూ రు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి బిటిఏ పతాకాన్ని ఆవిష్కరణ చేసి అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఉపాధ్యాయులకు రావాల్సినటువంటి అన్నిసౌకర్యాలను, సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారు. నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు మాట్లాడుతూ విద్యావ్యవస్థ బలోపేతానికి,ప్రభుత్వపాఠశాలలపరిరక్షణకు,ఉపాధ్యాయులసంక్షేమానికిపాటుపడుతున్నటు వంటి బిటిఏసేవలను కొనియాడారు. విద్యాశాఖాలో ఉన్నటు వంటి బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి కోసం బహుజన టీచర్స్ అసోసియేషన్ నిరంతరం కృషి చేసి విద్య వ్యవస్థను,సమాజాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈసందర్భంగావారు బహుజనటీచర్స్ అసోసియేషన్ఉపాధ్యాయులసంక్షేమం కోసంతీసుకునే చర్యలను పలువురు ప్రశంసించారు భవిష్యత్తు మరింత పోరాటాల ద్వారా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిషి కనేందుకు బిటిఏ కృషి చేయాలని పలువరువక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లాకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి ఎన్ ఎంఎంఎస్ కు ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కందుకూరులో 2023 టు 24 విద్యా సంవత్సరంలో 8వ తరగతి విద్యార్థులకు జరిగిన నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ కు ముగ్గురు విద్యార్థులు బల్లిపల్లి రామకృష్ణ కే జోయల్ సుధాకర్, కేకేతన్, ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి తెలిపారు. ఈ విద్యార్థులకు ప్రతి ఏటా రూ.12000లభిస్తుందని తెలిపారు. వీరికి తరఫీదునిచ్చిన ఉపాధ్యాయులు షేక్ సంధాని భాష ఎం రమణయ్య ఎస్ విప్రనారాయణ ఐ శ్రీనిధి పి బాపయ్య సరస్వతి పి మురళీకృష్ణ పి ప్రసాదరావు డి సుధాకర్ లను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ తలపనేని శ్రీనివాసులు ఎస్ మాధవరెడ్డి వై మహల్యారావు సిహెచ్ వెంకటేశ్వర్లు జి వెంకటేశ్వరరావు కే రాంబాబు ఎస్డి జిలాని భాష ఎం వెంకట్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బూడిదచెరువు కట్ట ఘటనపై న్యాయ విచారణ-సిపిఐ(ఎం)

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరులో డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మూలం రమేష్,మాట్లాడుతూ జెన్కో కట్ట దిగిన ప్రాంతాలని పరిశీలించామన్నారు. ఈ సందర్భంగా అక్కడ ప్రజల పరిస్థితులను సిపిఎం జిల్లా బృందం పరిశీలించిందని వివరిస్తూ నాసిరకంగా బూడిద చెరువు కట్ట నిర్మించిన కాంట్రాక్టర్పై చర్యలుతీసుకోవాలి.కట్ట నిర్మాణంలో లోపాలున్నాయి. తెగిపోతుందని చుట్టుపక్కలరైతులు హెచ్చరించిన స్పందించని ఇంజనీర్లపై తగు చర్యలు తీసుకోవాలి. నష్టపోయిన రైతాంగానికి ఎకరాకి మూడు లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి. స్థానికంగా ఉండే చేపల వేట మీద ఆధారపడి మత్స్యకారులు చేపల వేట మీద ఆధారపడ్డ గిరిజనుల దళిత కుటుంబాలకు పదివేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి,యాష్ పాండు చుట్టూ ప్రాంతాల్లోఉండే గ్రామాలను సురక్షితప్రాంతాలకుతరలించాలి. నేలటూరు ,నేలటూరు పాలెం, పైనాపురం దేవరదెబ్బ గిరిజన కాలనీ సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలి. బూడిద మేట వేసి పొలాలు పనికిరాకుండా పోయాయి. భవిష్యత్తులో తిరిగి ఆ పొలంలో మొక్కలు మొలిచే పరిస్థితి కూడా లేదు. ఈ బూడిదతో కూడుకున్న నీరు చుట్టుపక్కల బకింగ్ హెూమ్ కెనాల్ ,సొనకాల వలలో చేరి చేరి సకల జీవరాసులు నాశనం అయ్యే పరిస్థితికి దారితీస్తుంది. చేపలు, రొయ్యలు ఎండ్రకాయలు మిగతా జీవరాసులు జీవించే పరిస్థితి లేదు. ఇప్పటికే బూడిద చెరువు నిండిపోయి బూడిద గాలులకు ఎగిరి చుట్టుపక్కల గ్రామాల్లో ఇండ్ల మీద, మీద తినే ఆహార పదార్థాల మీద చేరి ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి బూడిద చెరువుకు వేసి ఉండే పైపులైన్లు తుప్పు పట్టిపోయి కాలం తీరి నిరంతరం లీకేజీలతో పంట పొలాలను నాశనం చేస్తున్నాయి.రైతులు ఆర్థికంగాతీవ్రంగానష్టపోతున్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులుమాదాల వెంకటేశ్వర్లు,గోగుల శ్రీనివాసులు,జినాగేశ్వరరావు,గడ్డంఅంకయ్య లు పాల్గొన్నారు

కనకదుర్గమ్మను దర్శించుకున్న కావలి శాసనసభ్యుడు

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలం కొండబిట్ర గుంటలో ఆదివారం నిర్వహించిన కనకదుర్గమ్మ పొంగళ్ళ కార్యక్రమంలో కావలిశాసనసభ్యుడు దగుమాటివెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నాడు.స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకుల ఆహ్వానంమేరకు గ్రామానికి విచ్చేసిన ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో సిరిసంపదలతో తులతూగేలా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బోగోలు మండలఅధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, టీడీపీ నేతలు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, నాయుడు రాంప్రసాద్, తోట వెంకటేశ్వర్లు, చింతం బాబుల్ రెడ్డి, స్థానిక నాయకులు, రావివిజయ్ రమేష్ రెడ్డి, మాజీఎంపిటిసి పాలకీర్తి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు రెడ్డి, బసిరెడ్డి, వాకామహేష్ రెడ్డి, వాకా ప్రభాకర్ రెడ్డి, వాకాశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్లపాలెంలో ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలుమండలం తాటి చెట్లపాలెం గ్రామానికి చెందిన కాటంగారి వెంకటే శ్వర్లు తండ్రి కాటంగారిశెట్టి మృతిచెందడంతో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం తాటి చెట్లపాలెంలోని వారి నివా సానికివెళ్లి శెట్టిభౌతిక ఖాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సాను భూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బోగోలు మండల అధ్య క్షులు మాలేపాటి నాగేశ్వరరావు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు పాల్ శెట్టి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంటకు పూర్వవైభవాన్ని గుర్తుచేసిన వాకర్స్

విశాలాంధ్ర-బిట్రగుంట: లిటిల్ ఇంగ్లాండ్గా పేరుగాంచి, ఆంగ్లేయులు నివాసమున్న సమయంలోని బిట్రగుంట పూర్వ వైభవాన్ని ఆదివారం బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులుఆప్రాంత ప్రజలకు తిరిగి గుర్తుచేశారు.వాకర్స్ అధ్యక్షుడు స్వర్ణనరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన త్రీ కే రన్ కార్యక్రమాన్ని కావలి మాజీ ఏఎంసీ అధ్యక్షుడు దేవరాలసుబ్రహ్మణ్యం పచ్చజెండాఊపి ప్రారంభించాడు. పలువురుదాతల సహకారంతో ఎంతోవ్యయప్రయాసలతో వాకర్స్ నిర్వహించిన ఈకార్యక్రమం పండుగవాతావరణాన్నితలపిస్తూ ఘనంగావిజయవంతమైంది కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి వారికి ధన్యవాదాలు తెలిపారు వయస్సులవారీగా నిర్వహించిన 3.కి పరుగుపందాలలో విజయంసాధించిన విజేతలను ప్రశంసాపత్రం, మెమొంటో, ఉత్తమ పతకాలతో సత్కరించారు. బోగోలు యాదవపాళానికి చెందిన ఐదు సంవత్సరాల బాలుడు సాయి తనతండ్రి మద్దిబోయిన వీరేంద్రతో కలిసి మూడు కిలోమీటర్లు పరుగు పందెంలోపాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వాకర్స్ నిర్వాహకులు నూకసాని శ్రీనివాసులు, జీవన్ కుమార్, కుందుర్తి శ్రీనివాసులు, ఎఫ్ఎ రాజు ఎస్ఎస్ మీనా, సత్యనారాయణ చార్యులు, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ చలపతి, మహిళాసభ్యులు నూకసానిరాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాపూరు మీదుగా బెంగుళూరుకు ఏసీ స్లీపర్ బస్సులు

విశాలాంధ్ర-రాపూరు:పొదలకూరు నుండి రాపూరు మీదుగా బెంగు ళూరుకు డైలీ ఏసీ స్లీపర్ బస్సు సర్వీ సులను ప్రారంభిస్తున్నట్లు కామాక్షి ట్రావెల్స్ వారు తెలియజేసారు. ఆదివారం నుంచి పొదలకూరు నుండి రాపూరు, వేంకటగిరి మీదుగా బెంగుళూరుకు తొలి సారిగా ఏసీ స్లీపర్ సర్వీసులను తమ సంస్థ వారు మాత్రమే ప్రారం భిస్తున్నట్లు తెలిపారు. డైలీ రాత్రి 8 గంటలకు పొదలకూరు, నుండి బయలుదెరి రాపూరు రాత్రి 9 గం నుండి బయలు దెరి బెంగుళూ రుకు ఒక సర్వీసుఅదే సమయంలో బెంగుళూరు నుండి పొదలకూరు కు మరో సర్వీస్ నడుపుతున్నట్లు తెలి పారు. పొదలకూరు, రాపూరు, వెంక టగిరి, తిరుపతి మీదుగా బెంగుళూరు రూట్ మ్యాప్ వుంటుందని తెలిపారు. కావున పొదలకూరు, రాపూరు, వెంకటగిరి, చేజర్ల, కలువాయి, సైదాపురం మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఆన్లైన్లో, రెడ్బస్ యాప్ ద్వారా సీట్లు రిజర్వేషన్ చేసుకోవచ్చన్నారు.మరిన్ని వివరాలకు ఫోన్నెంబర్లలతో 9440638725, 9550 326668 సంప్రదించాలని కోరారు.

నెల్లూరుఎంపీనికలిసిన ఎన్జీవో నాయకులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని జిల్లా ఏపీఎన్జీఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు ఆధ్వర్యంలోకలిశారు. ఈ కార్యక్రమములో రాష్ట్రఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లాఅసోసియేట్ అధ్యక్షులు నందిమండలం ఆంజనేయ వర్మ,ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజురామకృష్ణ,సంయుక్త కార్యదర్శి కడెం రాజేంద్ర ప్రసాద్,నగర అధ్యక్షులు చిలకా రామకృష్ణారెడ్డి, కోశాధికారి సురేష్,ఉపాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రావణమాసం సందడి

విశాలాంధ్ర - కొండాపురం : హిందూ సంప్రదాయంలో శుభకార్యాలకు శ్రావణమాసం పెట్టింది పేరు. ఆగస్టు 5 నుంచి శ్రావణ మాసం ప్రారంభం కానుంది. ఈ నెలలో అనేక పండుగలు కూడా ఉన్నాయి. 8న నాగుల చవితి, 16న వరలక్ష్మీ వ్రతం, 19న రాఖీ పండుగ, 27న కృష్ణాష్టమి. ఆగస్టు 9, 16, 23,30 తేదీలలో శ్రావణ శుక్రవారం ఉండనే ఉన్నాయి. ఈనెల 8,9,10,11,15,17,18, 22,23,24,28,30 తేదీలలో వివాహ ముహూర్తాలు ఉన్నాయి. గృహప్రవేశాలు, శంకుస్థాపనలకు కూడా అనేక శుభ ముహూర్తాలు ఉన్నాయి. శ్రావణ శుక్రవారంలో లక్ష్మీదేవికి విశేష పూజలు, కుంకుమ పూజలు చేయడం ఆనవాయితీ. శ్రావణమాసంలో మహిళలు వ్రతాలను ఆచరిస్తారు. పురోహితులు, మంగళ వాయిద్యాలు, ఫోటోగ్రాఫర్లు, వంట మాస్టర్లు, హైరర్స్, ఎలక్ట్రీషియన్లు, పూల అలంకరణ, బ్యాండ్ మేళం కళాకారులు, టైలర్లు అందరికీ ఈ మాసమంతా చేతినిండా పని ఉంటుంది. కళ్యాణ మండపాలు అన్ని కళకళలాడనున్నాయి. సెప్టెంబర్ 3 తో శ్రావణమాసం ముగిస్తుంది.

ప్రతి పాఠశాలలో డొక్కా సీతమ్మ ఫోటో



విశాలాంధ్ర - కొండాపురం : రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని వంట గదుల్లో డొక్కా సీతమ్మ ఫోటో ఏర్పాటు చేయాలని సీనియర్ గణిత ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం నాడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అన్ని పాఠశాలల్లో వంట గదులు ఉన్నందున అక్కడ ఆమె ఫోటో ఏర్పాటు చేయడం సముచితమన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు అయిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం పేరును డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనంగా మార్చారని తెలిపారు. ఈ పేరు మార్పు హర్షనీయమన్నారు. ఆంధ్రుల అన్నపూర్ణగా కీర్తి పొందిన డొక్కా సీతమ్మ పేరు పెట్టినందుకు సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు.

సుప్రీంకోర్టు తీర్పు పట్ల ఎమ్మార్పీఎస్ హర్షం

విశాలాంధ్ర-రాపూరు: 30 సంవత్స రాల పోరాటం మాదిగల అస్తిత్వానికి బలమైన పునాదని రాపూరు మండలంలోని వేపినేపి అరుంధతి వాడ రాపూరు పంచాయతీ లోనినవాపేట గ్రామం లో జండా ఆవిష్కరణ చెసి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగిందని ఎంఎస్ పి జిల్లా నాయకులు చింత కుంట అంకయ్య మాదిగ తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎం ఆర్ పిఎస నెల్లూరు జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ. మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలకుభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు నుండి బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రాణ త్యాగాలు చేసి అమరులైన మాదిగ బిడ్డలకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామన్నారు. ఒక తాటిపై నడిపిం చిన అభినవ అంబేద్కర్ మంద కృష్ణ మాదిగ కి ఏమిచ్చినా రుణం తీర్చు కోలేమన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాపూరు ఎంఆర్ పి ఎస్ మండల ఉపాధ్యక్షులు మాదిగరాపూరు టౌన్ అధ్యక్షులు మంగళ పూర్ వెంకటేష్ మాదిగ,విజయ్ మా దిగ, శ్రీనివాసులు మాదిగ,బాబుమా దిగ,వెంకటేష్ మాదిగ వేమయ్య మా దిగ,తోమాటి వెంకటయ్య మాదిగ, ఓరుపల్లి పోలయ మాదిగ, వెంకటయ్య మాదిగ, నాగేష్ మాదిగ, ముర ళి మాదిగ, భాస్కర్ మాదిగ,. తదిత రులు పాల్గొన్నారు.

సరస్వతీ పుత్రుడు బాలాజీ ఎస్వీయూ డీన్‌గా నియామకం

బాలాజీ ఉమ్మడి నెల్లూరు జిల్లా రాపూరు వాసి

13 పీహెచ్ డీ లకు మార్గదర్శకత్వం ..94 పరిశోధనా పత్రాలు

ఐసిఎంఆర్ సైంటిస్ట్ అవార్డు గ్రహీత..పలువురి అభినందనలు

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డీన్ గా ఇటీవల నియమితులైన బాలాజీ సరస్వతీ పుత్రుడు. ఎన్నో పరిశోధనలు, ఎన్నో పిహెచ్డీలకు మార్గదర్శకత్వం ఆయన సొంతం. ఉమ్మడి నెల్లూరు జిల్లా రాపూరు ఆయన స్వగ్రామం. అయితే చిత్తూరు జిల్లాలో ప్రాథమిక ప్రాథమిక ఉన్నత హైస్కూల్ విద్య కొనసాగింది. ఆయన సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి ఉన్నత చదువులు చదివి యూనివర్సిటీ డీన్ స్థాయికి ఎదిగారు. ఆ స్థాయికి రావడం వెనుక విద్య పరంగా ఆయన చేసిన కృషి, పట్టుదల దాగి ఉన్నాయి. ప్రాథమిక విద్య నుంచే ఆయనది కష్టపడే తత్వం. విద్యతోనే సమాజంలో మార్పులు సాధ్యమని నమ్మిన విద్యావేత్త బాలాజీ. ప్రొఫెసర్ ఎం బాలాజీ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి ఎమ్మెస్సీ చేశారు. హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్డీ చేశారు. యూఎస్ఏ లో పోస్ట్‌డాక్టిరల్ పరిశోధన చేసారు.

సరస్వతీ పుత్రుడికి సముచిత స్థానం

యూనివర్సిటీ విద్యలో విద్యార్థులకు ఏమేమి అవసరమో బాలాజీ అందరికీ చాటి చెప్పారు. విద్యార్థులకు పీహెచ్డీలో మార్గదర్శకత్వం చేసి ఎంతోమంది ని సైంటిస్టులుగా తీర్చిదిద్దారు. ఆయన సేవలను ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం గుర్తించి దేశంలోనే అత్యున్నత విశ్వవిద్యాలయం అయినా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి డీన్ గా నియమించింది. ఆయన మార్గదర్శకత్వంలో పీహెచ్డీ చేసిన ఎంతోమంది ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పలు పరిశోధనా సంస్థల్లో సైంటిస్టులుగా స్థిరపడటం విశేషం.

అంతర్జాతీయ గుర్తింపు

బాలాజీ పరిశోధనలకు గాను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పలుమార్లు గుర్తింపు లభించింది. ఇప్పటి వరకు 13 పీహెచ్డీలకు మార్గదర్శకత్వం వహించారు, 94 పరిశోధనా పత్రాలు సమర్పించారు. 10 పుస్తక అధ్యాయాలు , పుస్తకాలను ప్రచురించారు. 4 సమావేశాలు నిర్వహించారు వివిధ అంశాలపై 60 సెమినార్లకు హాజరయ్యారు. యుజిసి, డి.ఎస్.టి, డిబిటి, ఐ సి ఎం ఆర్, బిఆర్ఎన్ఎస్ వంటి సంస్థల నుంచి పలు పరిశోధనా ప్రాజెక్టులను పూర్తి చేశారు. లైఫ్ మెంబర్ ఆఫ్ న్యూట్రిషన్ సొసైటీ ఆఫ్ ఇండియా, సొసైటీ ఆఫ్ బయోలాజికల్ కెమిస్ట్స్, సొసైటీ ఆఫ్ అగ్రికల్చరల్ బయోకెమిస్ట్స్, లైఫ్ మెంబర్ గా ఉన్నారు. ఆయనకు ఇండియన్ సైన్స్ కాంగ్రెస్, ఐ సి ఎం ఆర్ సైంటిస్ట్ అవార్డులు లభించాయి. ఏపీ సి ఓ ఎస్ టి -2020 సైంటిస్ట్ అవార్డు కూడా ఆయన సొంతం చేసుకున్నారు. విద్యలో అత్యున్నత శిఖరాలకు చేరుకున్న బాలాజీ ఎందరికో ఆదర్శప్రాయుడు.

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-ముత్తుకూరు : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మనలోని మల్లూరు దళితవాడలో ఆదివారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లూరుసర్పంచ్ దువ్వూరు విజయకుమార్ రెడ్డి, నాయకులు హరిప్రసాద్ రెడ్డి, హేమంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల్లో విజయం సాధించాక సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తొలిసారి పంచాయతీకి రావడంతో ఘన స్వాగతం పలికారు. మొదట ఎస్సీ కాలనీలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాని ఆవిష్కరించారు. అనంతరంఅరుంధతీయ వాడలో శ్రీ మాతా పరమేశ్వరి ఆలయంలో జరిగిన ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా మాతమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మల్లూరు పంచాయతీతో పాటు దువ్వూరు గోపాల్ రెడ్డి కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిలిఈ సందర్భంగా గుర్తు చేశారు.మాతమ్మ తల్లిని దర్శించుకోవడంతో పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ మండపాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, షఫీ ఉల్లా, ఈదురు రామ్మోహన్ రెడ్డి, శంకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జర్నీ రమణయ్య, నాగార్జున స్థానిక నాయకులు, బిజెపి నాయకులు కాకుటూరు రవీందర్ రెడ్డి, ఆకుల ఈశ్వర్ రెడ్డి, సంపత్, జనసేన నాయకులు బొడ్డేపల్లి సురేష్ నాయుడు, రహీం పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అరవ రవీంద్ర యాదవ్

విశాలాంధ్ర-వరికుంటపాడు : టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు యాదవ్ ని మంగళగిరి లోని టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయంలోని ఆయన ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ సెక్రెటరీ అరవ రవీంద్ర యాదవ్. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ భారీ మెజారిటీతో గెలవడం, రాష్ట్ర టిడిపి అధ్యకులుగా ఎన్నిక ఐన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపినట్లు అన్నారు. పల్లా మాట్లాడుతూ భవిష్యత్ లో పార్టీని రాబోవు పంచాయతీ మరియు ఎంపీటీసీ ఎన్నికలను కూడా భారీ మెజారిటీతో పార్టీని గెలిపించాలని ఆయన సూచించారు. విజయవాడ ఎంపీ శివనాథ్ (చిన్ని)వారి పుట్టినరోజు సందర్భంగా ఎంపీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్ మరియు విజయవాడ ఎంపీ ను ను కలిసినవారిలో నెల్లూరు పార్లమెంట్ బిసి సెల్ సెక్రటరీ ఆరవ రవీంద్ర యాదవ్ మరియు టిడిపి నాయకులు ఆరవ వినోద్ యాదవ్ తదితరులు ఉన్నారు.

బులియన్ మర్చంట్స్ అండ్ పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ సేవలు ప్రశంసనీయం :వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోనిదినెల్లూరు ఆర్యవైశ్యబులియన్మర్చంట్స్ అండ్ పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ కార్యాలయంలో వృద్ధులకి ఫించను పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగానూతన కమిటీ అధ్యక్షులు కొనగల్లశోభన్ బాబు ఆధ్వర్యంలో వేమిరెడ్డి 70 మంది వృద్ధులకి ఫించను నగదును అందచేశారు. అలాగే వృద్ధులకి అన్నదానం చేసి దుప్పట్లు,పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ది నెల్లూరు ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్ అండ్ పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ సేవలు ప్రశంసనీయమనికొనియాడారు. గత 18 ఏళ్లుగా వృద్ధులకి పెన్షన్ అందచేయడం గొప్ప విషయమని ప్రశంసించారు. నూతనంగా ఏర్పడిన అధ్యక్షులు, కమిటీ సభ్యులకి ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. భవి ష్యత్‌లో కూడా అసోసియేషన్ తరపున మరిన్ని మంచి సేవా కార్యక్రమాన్ని చేసి అందరికి స్ఫూర్తిగా నివాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, కొనగళ్ళ శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శి అరవేటి వెంకట ఫణింద్ర కుమార్, కోశాధికారి భోగనాథం సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో నెల్లూరు జిల్లాలో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు రూరల్, కావలి, కావలి రూరల్, ఆత్మకూరు, ఎ.ఎస్.పేట, కలువాయి,
సైదాపురం, పొదలకూరు, టి.పి.గూడూరు, వెంకటాచలం, ఇందుకూరుపేట,
చేజర్ల, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, అల్లూరు, దుత్తలూరు.
వింజమూరు, కొడవలూరు, దగదర్తి
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 8074872332